జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 23, మే 2025
www.prajajyothinews.com



# వింత గొర్రెపిల్ల జననం

వలిగొండ మే22(ప్రజాజ్యోతి): మండలపరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వనగంటి స్వామికి చెందిన గొర్రె కడుపులో గురువారం 8 కాళ్లతో ఉన్న వింత గొర్రెపిల్ల జన్మించి వెంటనే మృతి చెందింది. దానిని గ్రామ ప్రజలు బారులుగా వచ్చి వింతగా చూసారు.







- పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు
- అధికారుల తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు జిల్లా స్థాయి అధికారులు
- స్పందించాలని గ్రామస్తులవినతి
- లేకుంటే చలో కలెక్టరెట్ ముట్టడి

## గ్రామపంచాయతీ..

# నిధులు స్వాహా..!




మఠంపల్లి, మే 22 ప్రజా జ్యోతి

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథ పాలెం గ్రామ పంచాయతీ నిధులను పంచాయతీ కార్యదర్శి స్వాహా చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పంచాయతీ కార్యదర్శి దారావత్ లక్ష్మణ్ నాయక్ గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు మూడు నెలల జీతాలు చెల్లింపులు ఉండగా ఐదు నెలలు వేతనాలు సిబ్బందికీ ఇవ్వాలని ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి సుమారు నాలుగు లక్షల రూపాయల నిధులను తన స్వంతానికి వాడుకోడంతో గ్రామస్తులు కొందరు పూర్తి ఆధారాలతో జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు గ్రామంలో విచారణ చేపట్టకుండా ఎంపిడిఓ, పంచాయతీ కార్య

## అభయమియ్యుమా...

# ఆంజనేయ అంటూ...!

- కుటుంబ సమేతంగా పలు దేవాలయాల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పూజలు



# చేయూత పెన్షన్లను సక్రమంగా పంపిణీ చేయాలి

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

వానకాలం అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులు సన్నద్ధంగా ఉండాలి

- చేయూత అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి



# వింత గొర్రెపిల్ల జననం



**వలిగొండ మే22(ప్రజాజ్యోతి):** మండలపరిధిలోని పహిల్వాన్ పురం గ్రామానికి చెందిన వనగంటి స్వామికి చెందిన గొర్రె కడుపులో గురువారం 8 కాళ్లతో ఉన్న వింత గొర్రెపిల్ల జన్మించి వెంటనే మృతి చెందింది. దానిని గ్రామ ప్రజలు బారులుగా వచ్చి వింతగా చూసారు.

# చైతన్యవంతమైన సమాజం కోసం మహిళలు సంఘటితం కావాలి




**మిర్యాలగూడ,మే 22, ( ప్రజాజ్యోతి ):** మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చైతన్యవంతమైన సమాజం కోసం నేడు మహిళలు సంఘటితమై స్త్రీలపై జరుగుతున్న దాడులను ఎదుర్కొనేందుకు పోరాట మార్గం లో నడుచుకోవాల ని భారతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ ప్రధాన కార్యదర్శి ఎర్రబోతు పద్మ లు అన్నారు. గురువారం మిర్యాలగూడ కేంద్రంలోని ఎన్ఎస్పీ క్యాంపు సిపిఐ కార్యాలయంలో నియోజకవర్గ మహిళా సమైక్యసమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలను ఉద్దేశించి ఎన్నికల మేనిఫెస్టోలోఇచ్చినటువంటి అన్ని హామీలను భేషరతుగా అమలు చేయాలన్నారు. దాసర్ల దుర్గమ్మ, ఎర్రబోతు పద్మ లు మాట్లాడుతూ భారతీయ మహిళా సమైక్య గ్రామ గ్రామాన మహిళలను చైతన్యం చేసినందుకు కృషి చేస్తుందని అందుకు మహిళలుసహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి ఎస్కె షమీం, సహాయ కార్యదర్శి ఎర్రమాధ సులోచన,టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్మకొండ అంజమ్మ, కార్యవర్గ నాయకురాలు మచ్చ శైలజ,దామరచర్ల సిపిఐ సహాయ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బునాదిగాని కాలువ పనులను పూర్తిచేసి సాగునీరు అందించాలి

## - గోద శ్రీరాములు




**ఆత్మకూర్ ఎం మే 22 (ప్రజా జ్యోతి)** పెండింగ్ లో ఉన్న బునాది కాలువ పనులను ప్రారంభించి రైతులకు సాగునీరు అందించాలని సిపిఐ పార్టీ కౌన్సిల్ సమావేశంలో జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా పనులు జరిగిన పూర్తిస్థాయిలో జరుగక సాగునీరు అందించక పోవడంతో ఈ ప్రాంత రైతులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, బడ్జెట్లో నిధులు కేటాయించిన పనులు ప్రారంభించడం లేదని,వెంటనే పనులను పూర్తి చేసి సాగునీరు అందించాలని ఆయన కోరారు. గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నాయకులకు సూచించారు. అంబోజు రాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు,మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం,మండల పార్టీ నాయకులు యాస బుచ్చిరెడ్డి,జల్ది రాములు, పాశికంటి లక్ష్మినరసయ్య, చెక్కదయాకర్ రెడ్డి,గుర్రం రాజమణి,సుల్తాన్ పురుషోత్తం,సోలిపురం లింగారెడ్డి,ఎండి నయీమ్,బత్తిని లింగయ్య పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్లను సక్రమంగా పంపిణీ చేయాలి

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**

**వానకాలం అభివృద్ధి కార్యక్రమాల పై అధికారులు సన్నద్ధంగా ఉండాలి**

**- చేయూత అవగాహన సదస్సులో కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**మిర్యాలగూడ, మే 22, ( ప్రజాజ్యోతి ):** వృద్ధులు, వికలాంగులు,వితంతువులు, ఒంటరి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం ద్వారా పంపిణీ చేస్తున్న పెన్షన్లలో ఎలాంటి అక్రమాలు చోటు చేసుకోకూడదని, ఒకవేళ ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. గురువారం మిర్యాలగూడకళాభారతిలో చేయూత పథకం పై నిర్వహించిన డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాల పెన్షన్లకు సంబంధించి ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీల లాగిన్ లలో ఉన్న వివరాలనుఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. అనారోగ్యం కారణంగా మంచానికి పరిమితమైన వారు, వివిధ కారణాలతో బయోమెట్రిక్ పడని వారికి మాత్రమే పంచాయతీ కార్యదర్శులు వారి బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లు చెల్లించాలన్నారు. శాశ్వతంగా వలస వెళ్లినవారు, ఇతరుల పెన్షన్లను కార్యదర్శులు బయోమెట్రిక్ ద్వారా పెన్షన్లను డ్రా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. మూడు నెలలకు మించి శాశ్వతంగా వలస వెళ్లినవారు, అలాగే చనిపోయిన వారు ,ఇతర కేసులకు సంబంధించిన వారి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి లో పరిశీలించి ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు . ప్రత్యేకించి వృద్ధాప్య పెన్షన్లలో చనిపోయిన వారి పేర్లను ఒకటికి రెండుసార్లు పరిశీలించి ఆన్లైన్ లో జాబితా నుండి తొలగించాలని, ఒకవేళ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినట్లు ఉంటే స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 29 వేల పెన్షన్లు శాశ్వతంగా వలస వెళ్లిన వారి జాబితాలో ఉన్నాయని, వాటన్నింటిని గత నెల నుండి క్షేత్రస్థాయి లో క్షుణ్ణంగా పరిశీలించి చనిపోయిన ,వలస వెళ్లిన పేర్లను తొలగించడం, చనిపోయిన వారి స్థానంలో వారి భార్య లేదా భర్తకు పెన్షన్ ఇవ్వడం వంటివి చేసిన తర్వాత ఈ సంఖ్య రెండువేలకు వచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఈ వివరాలన్నింటినీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో తప్పనిసరిగా మరణ రిజిస్టర్ నునిర్వహించాలని చెప్పారు. ఈ సదస్సులు చేయూత పెన్షన్ల అర్హత, నియమ నిబంధనలు, పెన్షన్లు పంపిణీలో పంచాయతీ కార్యదర్శులు పాటించాల్సిన నియమాలు, అథేంటికేషన్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వటం జరిగింది. వీటితోపాటు రానున్న మూడు రోజులు రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని , రానున్న సీజన్లో వనమహోత్సవం కింద మొక్కలు నాటేందుకు స్థలాలను గుర్తించడంతో పాటు, మొక్కలను పెంచాలని,ఇందుకు సంబంధించి 2025-26 సంవత్సరానికి గాను కార్యచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు టాయిలెట్లను మంజూరు చేయడం జరుగుతుందని,అలాగే ప్రతి ఇంట్లో, ప్రతి ప్రభుత్వ సంస్థలో సోక్ పిట్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, రాష్ట్ర సెర్ప్ కార్యాలయ సోషల్ సెక్యూరిటీ పెన్షన్ల పంపిణీ సంచాలకులు గోపాలరావు, ఇన్చార్జి జెడ్పి సీఈఓ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో 12 ఇంటర్మీడియట్ గురుకులాలు ఏత్తివేయాలనే నిర్ణయం వెనక్కితీసుకోవాలి...!

**- ఎస్ఎఫ్ఐదామరచర్ల మండల కార్యదర్శి వీరన్న**



**దామరచర్ల, మే 22,( ప్రజాజ్యోతి ):** రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న నాయక్ డిమాండ్ చేశారు. గురువారం స్థానికంగా మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. నేడు కార్పోరేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్ధులకు ఆసరాగా ఉన్నాయి. వాటిని ఇప్పుడు ఏత్తివేయడం ద్వారా పేద విద్యార్ధులకు చదువు దూరం అవుతుంది. ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కితీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలి. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# జైబోలో హనుమాన్ కీ!

**హాలియా,మే22(ప్రజా జ్యోతి)** హనుమాన్ జయంతి సందర్భంగా తెల్లవారుజాము నుండే హాలియా పట్టణంలోని హనుమాన్ ఆలయంలో అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి పూజ,108 కలశములచే స్వామివారికి పంచామృత అభిషేకం,తమలపాకులచే అర్చన, ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్,చిట్టిప్రోలు యాదగిరి,రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, చేన్ను వెంకటనారాయణ రెడ్డి, గుర్రం ప్రభాకర్ రెడ్డి, పేలపూడి బాలకృష్ణ,రాయప్రోలు మురళి శర్మ,నోముల నరేష్,కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**నిడమనూరు,మే21(ప్రజాజ్యోతి):** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి అన్నారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీరెడ్డి ఆదేశానుసారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రాజన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు యదుళ్ల నర్సింహారెడ్డి మాట్లాడుతూ రాజన్నగూడెం గ్రామానికి చెందిన కట్నం హైమావతి రూ. 60వేలు చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా కసిరెడ్డి మహేందర్ రూ. 52వేలు,అనంతరంసామ నాగార్జున 30వేలు, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు . ఈకార్యక్రమంలో పిసిసి డెలికేటెడ్ ముంగి శివ మారయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ మజ్జిగ లక్ష్మీ వెంకట్ రెడ్డి ,దయాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ బత్తుల నరేందర్ ,దేవిరెడ్డి నాగిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రాజన్న గూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తుల అశోక్ ,కొండల్ , షేక్ చాంద్ పాషా,తదితరులు,పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు





**మోతె మే 22( ప్రజా జ్యోతి ):** గురువారం మండల పరిధిలోని నామవరం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు ఆంజనేయ స్వామి విగ్రహాలకు అర్చకులు పుణ్య వేదమంత్రాల నడుమ విశిష్ట పంచామృత అభిషేకాలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నని ఎవరు కూడా వృధా చేయకూడదని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డీఈ కృష్ణయ్య, కిసాన్ సెల్ కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ మధు రెడ్డి మధుసూదన్ రెడ్డి, గ్రామ ప్రజలు, నాయకులు,భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మొక్కల పరిరక్షణకు మహిళలు సహకరించాలి




## - మున్సిపల్ కమిషనర్ యూసుఫ్

**మిర్యాలగూడ,మే 22, ( ప్రజాజ్యోతి ):-** నాటిన మొక్కల పరిరక్షణకు మహిళలుసహకరించాలని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ కోరారు. గురువారం మిర్యాలగూడ మున్సిపాలిటీలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అమృత్ 2.0 కార్యక్రమంలో భాగంగా చైతన్యనగర్ లో ఉన్న పందిర్లపల్లి చెరువు వద్ద ఉమెన్స్ ఫర్ ట్రీ అనే కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగామున్సిపల్ కమిషనర్ యూసఫ్ మాట్లాడుతూ చెరువు కింద ఉన్న సంఘ సభ్యులచే మొక్కలు నాటడం వాటి సంరక్షణ ఆవశ్యత, విధానం గురించి తెలిపారు. చెరువులు కుంటల వద్ద మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మెప్మా డీఎంసీ శివాజీ, టిఎంసి పి. బక్కయ్య, కమ్యూనిటి ఆర్గనైజర్, రిసోర్స్ పర్సన్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఇంగ్లీష్ బోధనలో పట్టు సాధించేందుకు ఉపాధ్యాయులకు శిక్షణ దోహదపడుతుంది..!

## - డి ఆర్ పి నూనె సుదర్శన్

**మిర్యాలగూడ,మే 22, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఐదు రోజుల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణను గురువారం డిఆర్పీ నూనె సుదర్శన్ సందర్శించారు. ఉపాధ్యాయులు అందరూ తరగతి గదిలో ఆంగ్ల భాష బోధన చేయడంలో సలహాలు సూచనలు అందించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతుంది కాబట్టి ఉపాధ్యాయులు ఆ దిశగా తమ నైపుణ్యాలను పెంపొందించుకొనే విధంగా శిక్షణలు నిర్వహిస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థులు కూడా చాలా సులభంగా ఆంగ్ల భాష నేర్చుకొనే విధంగా బోదనాభ్యసన ప్రక్రియలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఎల్. బాలు నాయక్, ఆర్పీలు గులాం అహ్మద్, మక్బూల్ అహ్మద్, మచ్చ రఘు, సాగరయ్య, సైది రెడ్డి, తులసిరాం, అంబటి శ్రీను, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.





# నూతన తహాశీల్దార్ దశరథ ను కలిసిన ఉపాధ్యాయులు



**వలిగొండ మే22(ప్రజాజ్యోతి న్యూస్)** మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయానికి నూతనంగా బదిలీపై వచ్చిన నూతన తహశీల్దార్ దశరథను ఎం ఈ ఓ భాస్కర్, పీఆర్టీయు మండల కమిటీ అధ్యక్షులు పసల విజయానంద్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు కొనసాగుతున్న శిక్షణ శిబిరాలకు పాల్గొనవలసిందిగా ఆహ్వానించారు.

# భక్తిప్రపత్తులతో హనుమత్ జయంతి



**కోదాడ టౌన్ ,మే 22 (ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం నడిగూడెం మండల పరిధిలోని రత్నవరం గ్రామంలోని దేవాలయంలో ప్రజా జ్యోతి టౌన్ రిపోర్టర్ నరేష్ వర్మ రజిత. కుమారుడు కార్తికేయ వర్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలన్నీ జై హనుమాన్ నినాదాలతో మారు మోగాయి. హనుమాన్ చాలీసా పఠించారు. కోలాటాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

# అంగరంగ వైభవంగ హనుమాన్ జయంతి

## మాలోతు మోతిలాల్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**పాలక వీడు, మే 22(ప్రజా జ్యోతి):** పాలకవీడు మండలం బెట్టే తండ గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమాన్ ఆలయంలో మాజీ జడ్పీటీసీ మాలోత్ బుజ్జి మోతిలాల్, మాజీ సర్పంచ్ మాలోత్ మోతిలాల్ నాయక్ ఆద్వర్యంలో ఆలయ పూజారి వెంకన్న ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం వారి ఆద్వర్యంలో రెండువేల మంది భక్తులకు మహా అన్నదాన ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని,పంటలు సమృద్ధిగా పండాలని హనుమాన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ అధికారి బాణోత్ సోమ్లు, కాంగ్రెస్ నాయకులు బండవత్ నగేష్, బండవత్ శ్రీను, నాని,క ిషన్,నాగేశ్వ రావు ,శివాజీ,విక్రమ్,హతిరాం, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతులకు అందుబాటులో ఉంచాలి

**కోదాడ టౌన్, మే 22 ( ప్రజా జ్యోతి):** ఖరీఫ్ సీజన్ మొదలవుతున్నందున నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను రైతాంగానికి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో ప్రతియేటా నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యవసాయ శాఖ అధికారుల ఉదాశీనత, నిర్లిప్తత వల్ల ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ వ్యాపారులు నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమాయకులైన రైతులకు అంటగట్టి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఈనాటి వరకు ఆప్రక్రియను ప్రారంభించిన దాఖాలాలు లేవని ఆరోపించారు. అడపాదడపా వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు ఫోటోలకు ఫోజులు ఇవ్వటం తప్పితే, ఇంతవరకు నకిలీ విత్తనాలను పట్టుకున్నట్లు ఒక్కటంటే ఒక్కసంఘటన లేదని హేళన చేసారు. నకిలీ విత్తనాలు, పురుగు మందుల వల్ల రైతులు నష్టపోయిన సందర్భాల్లో షాపు యజమానితో పాటు ఆప్రాంత వ్యవసాయ శాఖ అధికారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## విద్యుత్ షాక్ తగిలి గేదెలు మృతి...



**మోతె మే 22(ప్రజా జ్యోతి):** మోతె మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామంలో బుధవారం మధ్యాహ్నం ఎడతెరిపి లేకుండా  లేకుండా కురిసిన భారీ వర్షానికి విద్యుత్ తీగలు తెగి గేదెల మీద పడడంతో కోల వెంకన్న అనే పాడి రైతు 2 గేదెలు మృతి చెందాయి. గేదెలు కాసుకొని జీవనం సాగిస్తున్న కోల వెంకన్న గేదెలు మృతి చెందడంతో బోరున విలపించారు. జీవన ఉపాధి కల్పించే గేదెలు మృతిని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మునిరవుతున్నారు.

## అంగడిపేట గ్రామంలో బొడ్రాయి పండుగ తృతీయ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన - అనంత చంద్రశేఖర్ గౌడ్



**చండూర్ మే 22 (ప్రజా జ్యోతి):** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట గ్రామంలో గురువారం బొడ్రాయి పండుగ తృతీయ వార్షికోత్సవం పాల్గొన్న కాంగ్రెస్ చండూరు పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ వారి తో పాటు తాజా మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేశం, ఇరిగి శంకర్, ఇరిగి వెంకటేశం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అన్నిదానాల కన్నా అన్నదానం గొప్పది.



**నాగారం మే 22 ప్రజా జ్యోతి.** అన్ని దానాల కన్నా మహా అన్నదానం  మాజీ సర్పంచ్ తీగుళ్ల స్వరూప ప్రశాంత్ అని అన్నారు. గురువారం నాగారం మండలంలోని అన్ని గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం  పేరబోయిన గూడెం గ్రామంలో మెట్టు శంకర్ మెట్టు ప్రవీణ్  వీరాచారి నిమ్మనగోటీ అంజలినాగార్జున  సహకారంతో 250 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు కురేశం సంతోష్ కుమార్ అర్చకులు కాశి వేణు శాస్త్రి  కాశీ వెంకటేశ్వర చాగంటి భద్రయ్య విజయ్ కుమార్ మల్లేష్ యాకమల్లు సైదులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ మేస్త్రికి రూ.12వేలు ఆర్థిక సహాయం అందజేత



**నిడమనూరు,మే21 (ప్రజాజ్యోతి):** రాజన్నగూడెం గ్రామానికి చెందిన హమాలీ మేస్త్రి కాశీం గత కొద్దిరోజుల క్రితం దురదృష్టం త్రాగు నీటిని సరఫరా చేయడానికి వెళ్లుచుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టడంతో తీవ్ర గాయ నాలై య్యాయి. ఈవిషయం తెలుసుకొని వెనిగండ్ల పిఏసిఎస్ చైర్మన్ కొప్పోలు వెంకటరామారావు అనుమతితో కాశీంకు రూ.10 వేలు,వెనిగండ్ల పిఏసిఎస్ ఇంచార్జీ నల్లపు రాజు వెంకన్న వ్యక్తిగతంగా రూ. 2వేలు మొత్తం కలిపి రూ. 12వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తడకమళ్ల శేఖర్, పిఏసిఎస్ కమిటీ సభ్యులు జంగిలి ప్రభాకర్ , కాట్నం రవి,మండలి చిన్నకోటయ్య,మజ్జిగపు దయాకర్ రెడ్డి, దేవి రెడ్డి నాగిరెడ్డి, జానీ, రవి, సైదులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు తక్షణం చర్యలు తీసుకోవాలి






**భువనగిరి మే22(ప్రజాజ్యోతి న్యూస్)** పల్లెలు పచ్చదనంతో వెలసిల్లెందుకు గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అదనపు కలెక్టర్ రెవెన్యూ వీరారెడ్డి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో పారిశుధ్యం మెరుగుకు చేపట్టవలసిన పలు అంశాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూవ్యక్తిగత మరుగుదొడ్లకు, వ్యక్తిగత సోక్ పిట్స్, కమ్యూనిటీ సోకు ఫిట్స్, డ్రైనేజ్ సోక్ పిట్స్ లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 428 గ్రామపంచాయతీల్లో కమ్యూనిటీ సోక్ పిట్స్ తప్పని సరిగా నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, ఇప్పటి వరకు  11 మంజూరు చేసినందున ఈ మాసంలో పూర్తిచేయాలన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కూడా వ్యక్తిగత సోక్ పిట్ లను మంజూరు చేయాలన్నారు. 4997 సోక్ పిట్ లను మంజూరు చేయగా 112 మాత్రమే మంజూరు కావడం జరిగిందన్నారు. స్వచ్ భారత్ మిషన్ క్రింద 12 కమ్యూనిటీ టాయిలెట్ కాంప్లెక్స్ మంజూరు చేశామని సత్వరమే పూర్తి చేయించాలన్నారు. ఎంపీడీఓ లు పంచాయతీ సెక్రటరీ లతో నిర్మాణపనులపై సమీక్షిస్తూ ప్రగతి సాధించాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో శోభారాణి డిఆర్డిఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన చెందొద్దు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి



**వలిగొండ మే22(ప్రజాజ్యోతి న్యూస్)** ధాన్యం కొనుగోళ్లలో రైతులు ఆందోళన చెందొద్దని చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన స్థానిక తహశీల్దార్ దశరథ తో కలిసి  మండలంలోని సంగెం, గోకారం, గోల్నేపెల్లిలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడుతూ  మండలవ్యాప్తంగా వివిధ గ్రామాలలో బుధవారం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాలలో తూకాలు చేసి నిల్వ ఉన్న ధాన్యం బస్తాలు పాక్షికంగా తడిపోవడంతో రైతులు మళ్లీ ఆరపెట్టాలని ఆందోళనకు గురయ్యారని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించి రైస్ మిల్లు యజమానులతో మాట్లాడి లారీలు సమకూర్చి వివిధ గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న సుమారుగా 6930 బస్తాల ధాన్యాన్ని ఎగుమతులు చేయించి మిల్లులకు రవాణా చేశారు. కొనుగోలు కేంద్రాలలో నిల్వవున్న ధాన్యం రాశులు వేణు వెంటనే త్వరిత గతిన కొనుగోలు చేస్తామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి రాములు ని పరామర్శించిన నంద్యాల నరసింహారెడ్డి.

**మునగాల మే 22 (ప్రజా జ్యోతి): –** సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు  వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు  సతీమణి ములకలపల్లి కుమారి మరణం బాధాకరమనినల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. కొక్కిరేణి గ్రామంలో వారి స్వగ్రామానికి  వచ్చి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పి చారు  నల్లగొండ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి, తోపాటు  సిపిఎంరాష్ట్ర కమిటీ సభ్యులు మదిరెడ్డి సుధాకర్ రెడ్డి , సయ్యద్ హాశం, నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వరావు, శాఖ కార్యదర్శి, మండల నాయకులు నందిగామ సైదులు, మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ రావులపెంట వెంకన్న, బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంబయ్య , ములకలపల్లి నాగరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి

**మునగాల మే 22(ప్రజా జ్యోతి): –** మునగాల మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు తూముల వీరస్వామి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించామని మొదట పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి తదనంతరం పూజా కార్యక్రమాలను మొదలు పెట్టామని ఆంజనేయ స్వామికి ఇష్టమైన హనుమాన్ చాలీసా ను 108 సార్లు పారాయణం చేయడం జరిగిందని తధానంతరం 18 రకాల నైవేద్యాలతో స్వామివారికి నైవేద్యం పెట్టిన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 4000 మంది పాల్గొన్నారు అని, దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ నిధులు స్వాహా

**- ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**
**- అధికారుల తీరుపై మండిపడుతున్న గ్రామస్తులు**
**- జిల్లా స్థాయి అధికారులు స్పందించాలని గ్రామస్తుల వినతి లేకుంటే చలో కలెక్టరెట్ ముట్టడి**




**మఠంపల్లి, మే 22 ప్రజా జ్యోతి** సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామ పంచాయతీ నిధులను పంచాయతీ కార్యదర్శి స్వాహా చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇందుకు సంబంధించి గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పంచాయతీ కార్యదర్శి దారావత్ లక్ష్మణ్ నాయక్ గ్రామ పంచాయతీ సిబ్బంది వేతనాలు మూడు నెలల జీతాలు చెల్లింపులు ఉండగా ఐదు నెలలు వేతనాలు సిబ్బందికీ ఇవ్వాలని ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి సుమారు నాలుగు లక్షల రూపాయల నిధులను తన స్వంతానికి వాడుకోడంతో గ్రామస్తులు కొందరు పూర్తి ఆధారాలతో జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న ఇప్పటి వరకు గ్రామంలో విచారణ చేపట్టకుండా ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి ని, ఫిర్యాదు దారులను తన కార్యాలయంలోని ఛాంబర్ కు పిలిపించుకొని తూతు మంత్రంగా విచారణ చేపట్టినట్లు సమాచారం. కానీ అట్టి నివేదిక ఇప్పటి వరకు జిల్లా అధికారులకు చేరలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి ని సస్పెండ్ చేస్తూ స్వాహా చేసిన నిధులను రికవరీ చేయాలనీ లేనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని తెలిపారు.

# అభయమియ్యుమా... ఆంజనేయ అంటూ...!





## - కుటుంబ సమేతంగా పలు దేవాలయాల్లో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పూజలు

**మిర్యాలగూడ, మే 22,( ప్రజాజ్యోతి ):** హనుమత్ జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కుటుంబ సభ్యులతో కలిసి పలు ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భార్య మాధవి కుమారులు సాయి ప్రసన్న కుమార్ రెడ్డి, సాయి గణేష్ ఈశ్వర్ రెడ్డి లతో కలిసి పట్టణంలోని ప్రధాన ఆంజనేయ స్వామి దేవాలయం, ఈదులగూడ, రెడ్డి కాలనీ తదితర దేవాలయాలను ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలపై అభయాంజనేయుడి చల్లని కరుణ కటాక్ష వీక్షణాలు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# గ్రామగ్రామాన అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, మే 22(ప్రజాజ్యోతి)** మండల పట్టణ వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని జలాల్ పూర్, ముక్తపుర్ గ్రామంలో, పట్టణంలోని వెంకటరమణ కాలనీలో హనుమాన్ జయంతి వేడుకలలో భాగంగా ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుండు మధు, గుండు సూర్య, తవుటం ఉమాకాంత్, ఏలే చంద్రబాబు, ఏలూరు ఈశ్వర్, చంద్రయ్య, లక్ష్మీనారాయణ, ప్రసాద్, ధనుంజయ, లక్ష్మయ్య, విష్ణు, ప్రభాకర్, జంగయ్య గ్రామాల ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# రామన్నపేటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**రామన్నపేట, మే 22( ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణంలో ప్రసిద్ధిగాంచిన ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు స్వామిని దర్శించుకుని ఆకు పూజ చేసి హనుమాన్ విగ్రహానికి అభిషేకాలు, యజ్ఞాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు నాగ సీతారామ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. ఈ పూజా కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, భక్తుల సహకారంతో ఏర్పాటు చేసిన నిధి నుండి అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గోదాసు సుగ్రీవులు, లవణం ఉపేందర్, జెల్లా వెంకటేష్, కోట సుధాకర్, తమ్మిశెట్టి అంజయ్య, షీలా నాగభూషణం, కొత్తమాసు మధుసూదన్, కొత్తమాస్ నవీన్, కొంపెల్లి వెంకన్న, వీరమల్ల వెంకటయ్య, కొమ్ము శేఖర్, బొడ్డు శంకరయ్య, వనం బిక్షం, సాల్వేరు నాగరాజు, కోట విజయ వెంకన్న, చంద్రగిరి సత్తయ్య, సోమ నరసింహ చారి, మునీశ్వర్, రాంబాబు, కేశవదాస్ ఉదయ్, లవణం సాయి, గంగాపురం శంకర్, మద్దెగల్ల కళ్యాణి నరసింహ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన వివేరా గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత సద్ది వెంకట్ రెడ్డి




**భువనగిరి,మే 22 (ప్రజాజ్యోతి)** భువనగిరి కి చెందిన ఆటో డ్రైవర్ కొంగలరాజు కుమార్తె కుమారి మహేశ్వరి, అండమాన్ నికోబార్ దీవిలోని పాండిచ్చేరి యూనివర్సిటీ లో ఎం ఎస్సి, మెరైన్ సబ్జెక్ట్ నందు చివరి సెమిస్టర్, చదువుతుంది, పేద కుటుంబానికి, చెందిన తమకి చివరి విడత ఫీజు సహాయం చేయమని, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారిని సంప్రదించగా క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్, వివేరా గ్రూప్ ఆఫ్ హోటల్స్ అధినేత సద్ది వెంకటరెడ్డి, వెంటనే స్పందించి వారి గురువు సద్గురు శ్రీ,శ్రీ,శ్రీ , కందుకూరి శివానంద మూర్తి, గురూజీ పేరు మీద 25000/-వి అందించటం జరిగింది. ఈ కార్యక్రమం లో అధ్యక్షుడు హనీఫ్, ఎలెక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్, సుమంత్, క్లబ్ అడ్మిన్ ఏపీ. ఉపేందర్ రావుబాలాజీ పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో అక్షరాస్యత అవగాహన కార్యక్రమం



**మోతె మే 22( ప్రజా జ్యోతి ):** గురువారం మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా బ్యాంకు కు సంబంధించిన ఇన్సూరెన్స్, క్రాప్ లోన్, సంఘాల గురించి, ఏటీఎం కార్డు కు సంబంధించిన మరియు సైబర్ క్రైమ్ సంబంధించిన విషయాలు చెప్పడం జరిగింది. ప్రతి ఒక్క వ్యక్తి బ్యాంకు అకౌంట్ కలిగి ఉండాలని, రికరింగ్ డిపాజిట్లు, ఫిక్స్ డిపాజిట్, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పతాకాలు గురించి చెప్పడం జరిగింది. ఇక కార్యక్రమాల్లో ఆర్బిఐ ఆఫీసర్ గోమతి, ఎఫ్ఐసి ఆఫీసర్ జగదీష్, ఉర్లుగొండ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వీరకుమార్, ఫీల్డ్ ఆఫీసర్ రవి, క్యాషర్ తేజ క్లర్క్, మహమ్మద్ వహీద్, ఖాతాదారులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై ప్రవీణ్ కుమార్**




**మునగాల మే 22 (ప్రజా జ్యోతి):-** సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని.. చదువుకున్న వారే ఎక్కువగా మోసపోతున్నారని మునగాల మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోషల్ మీడియా, రెంటల్, ఇన్వెస్ట్మెంట్, లోన్స్, బెట్టింగ్ యూప్, కస్టమర్ కేర్ మోసాలు అధికంగా జరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల బారిన పడినప్పుడు సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఫోన్. 1930కి.. ఇతర సమస్యలు ఎదురైతే 100కి డయల్ చేయాలని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్న తరుణంలో మండల ప్రజలు, యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## వెల్లంకిలో ఘనంగా హనుమాన్ జయంతి



**రామన్నపేట,మే 22 (ప్రజా జ్యోతి)** మండలంలోని వెల్లంకి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతుల ఆధ్వర్యంలో గణపతి నవగ్రహ కలశ పూజలు నిర్వహించారు,స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు, రంగురంగుల పూలమాలతో ప్రత్యేకంగా అలంకరించి నైవేద్యం సమర్పించారు,అనంతరం లోక కళ్యాణార్థం హెూమం నిర్వహించారు, పూర్ణాహుతి చేశారు, భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు,ఈ కార్యక్రమంలో అ-ర్చకులు పందిళ్ళ విద్యాసాగర్ శర్మ వెంకటేశం శాస్త్రి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు



**పెన్ పహాడ్ మండలం,మే 22 (ప్రజా జ్యోతి):** హనుమాన్ జయంతిని సందర్భంగా పెన్పహాడ్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఆంజనేయ స్వామి దేవాలయాల్లో తెల్లవారుజాము నుండే స్వామివారికి పంచామృత అభిషేకాలు, ఆకు పూజ, విశేషా అలంకరణ, నీరాజనా మంత్రపుష్పాలు పూర్ణాహుతి, హెూమాలు జైశ్రీరామ్ జైహనుమాన్ నామ స్వరముతో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు పూలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. చీదెళ్ల గ్రామంలో కొలువై ఉన్న భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఆలయకమిటీ,ట్రస్ట్ సభ్యులు, వేదపండితులు వారణాసి భాస్కర్ శర్మ తో పూజలు ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తాంజనేయస్వామి ట్రస్ట్ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## 12 ఎస్సీ గురుకుల జూనియర్ కళాశాలల మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

### - పి పి ఎల్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య



**తుంగతుర్తి, మే 22,(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సోషల్ వెల్ఫేర్ సెక్రెటరీ అనాలోచిత%శీ%గా తీసుకున్న నిర్ణయం సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల లను రాష్ట్రవ్యాప్తంగా 12 కళాశాలలను మూసి వేయడమే కాకుండా ఒకేషనల్ కోర్సులను తీసివేయాలని ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ(పిపిఎల్) రాష్ట్ర అధ్యక్షులు మచ్చ నరసయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు లేరనే సాకుతో జూనియర్ కళాశాలలను మూసివేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ప్రభుత్వం అడ్మిషన్ల ప్రక్రియ జాప్యం వల్లనే గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు చేరలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలో అడ్మిషన్లు విద్యా సంవత్సరం ప్రారంభంలో నే తక్షణ ప్రవేశాల విధానం అమలు చేయడం లేదని అన్నారు. దీని వలన ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం విద్యార్థులను దోచుకునేందుకు అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులు లేరనే సాకు అసంబద్ధమైన్నాదని అన్నారు. అడ్మిషన్లు జాప్యం చేయడం వలన గురుకుల జూనియర్ కళాశాలలో అడ్మిషన్ విద్యార్థులు పొందలేకపోతున్నారని అన్నారు. గురుకులల్లో జూనియర్ కళాశాలను మూసి వేయడం వల్ల పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా 12 జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతొ పాటు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

# అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్గొండ మే 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** రానున్న మూడు రోజులపాటు సాధారణ, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. జిల్లా నుండి మండల స్థాయి గ్రామ స్థాయి వరకు అధికారులు అందరూ వారి వారి కార్య స్థానాలలో ఉండాలని చెప్పారు. ఎక్కడైనా వర్షాల కారణంగా పిడుగులు పడి ప్రాణా నష్టం,ఆస్తి నష్టం వంటివి జరిగితె తక్షణమే సమాచారం అందించాలన్నారు. గురువారం ఆమె జిల్లా అధికారులతో వివిధ అంశాలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేకించి మిషన్ భగీరథ, విద్యుత్తు, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి తాగునీటి వ్యవస్థకు, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని, లోతట్టు ప్రాంతాల వైపు ప్రజలు వెళ్లకుండా ముందుగానే అప్రమత్తం చేయాలని, పిడుగులు పడి పశువులు, మనుషులు చనిపోకుండా ముందు జాగ్రత్త. అవగాహన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముందస్తు సమాచారం లేకుండా, అనుమతి లేకుండా ఎవరు సెలవుల్లో వెళ్ళవద్దని ఆమె ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా తక్షణమే ధాన్యాన్ని మిల్లులకు పంపించాలని, ఇంకా ఎక్కడైనా ధాన్యం వస్తున్నట్లయితే టార్పాలిన్లతో కప్పి ఉంచి దాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తులను బ్యాంకర్లు తక్షణమే పరిశీలించి ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు. వర్షం కారణంగా విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫార్మర్లకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే చెరువులు, రోడ్లు, ఇతర ప్రభుత్వ ఆస్తులకు ఎక్కడైనా నష్టం వాటిల్లినట్లైతే తక్షణం సమాచారం అందించాలని తెలిపారు. ఈ టెలికాన్ఫరెన్స్ కు జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ





**నల్గొండ మే 22(ప్రజాజ్యోతి ప్రతినిధి):** అడవిదేవులపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా సంతృప్తికరమైన వైద్య సేవలు అందిస్తున్నందుకుగాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పి. హెచ్. సి డాక్టర్, వైద్య సిబ్బందిని అభినందించారు. గురువారం ఆమె ఏడిపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఏఎన్సి రిజిస్టర్, ఓపి రిజిస్టర్, ఈడిడీ క్యాలెండర్, ఏఎన్సీ చెకప్ రిజిస్టర్ అన్నింటిని పరిశీలించి రిజిస్టర్ లన్ని ఎప్పటికప్పుడు నిర్వహిస్తుండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఎలాంటి కేసులు పి. హెచ్. సికి వస్తున్నాయని....? రిఫరల్ హాస్పిటల్ కి ఎక్కడికి పంపిస్తున్నారని....? పిహెచ్ సి డాక్టర్ జానకిరాములు ను అడుగగా మిర్యాలగూడకు పంపిస్తామని తెలిపారు. గురువారం ఎంత మంది ఓపి వచ్చారని.....?అడగగా 35 మంది పేషెంట్లు ఓపి రికార్డు అయిందని తెలియజేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలో ఉన్న భవిత కేంద్రాన్ని తనిఖీ చేయగా అక్కడ విద్యుత్తు కనెక్షన్ సరిగా లేనందున తక్షణమే విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. అలాగే కిటికీలకు అద్దాలు వేయించాలని, టాయిలెట్లకు అండర్ డ్రైనేజీ తో పాటు, నిరంతరం నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంతేకాక భవిత కేంద్రంలో ర్యాంపు ఏర్పాటు చేయాలని, ఇంకా ఏమైనా సహాయం అవసరమైతే చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి ప్రభుత్వ భూములు, అటవీ భూములను సర్వే చేసిన వివరాలతో రిపోర్ట్ పంపించాలని తహసిల్దారు వి. రాగ్యనాయక్ ను ఆదేశించారు. ముఖ్యంగా ఎంజాయ్ మెంట్ సర్వే ప్రకారం ఎవరెవరు పట్టా పొజిషన్లో ఉన్నారు...... ?ఎవరు కబ్జాలో ఉన్నారో పూర్తి వివరాలను సమర్పించాల్సిందిగా ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్, మండల ప్రత్యేక అధికారి, డిఎస్ఓ వెంకటేశం, తహసిల్దార్ రాగ్యా నాయక్, ఎంఈఓ, తదితరులు ఉన్నారు.

# తోపుడు బండ్లు తొలగించడం పై చిరు వ్యాపారుల ఆందోళన



**మిర్యాలగూడ,మే 22, ( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన సాగర్ రోడ్డుపై ఉన్న తోపుడు బండ్లు, డబ్బా కోట్లను పోలీసులు తొలగించడాన్ని నిరసిస్తూ చిరు వ్యాపారులు గురువారం స్థానిక సాగర్ రోడ్డుపై పండ్లు, ఇతర సామాగ్రి పారబోసి రాస్తారోకో చేశారు. రాస్తా రోకోతో ఇరువైపుల కిలో మీటర్ వరకు వాహనాలు నిలిచి పోయాయి, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఒన్, టూ టౌన్, రూరల్ ఇన్స్పెక్టర్లు మొతిరాం, సోమనర్సయ్య, పిఎన్డి ప్రసాద్, ఎస్ఐలు రాంబాబు, వెంకటేశ్వర్లు, ఎఎస్ఐలు చంద్రయ్య, మట్టయ్య, పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా చిరువ్యాపారులు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా ఫుట్ పాత్ పై వ్యాపారాలు చేస్తూ జీవిస్తున్నామని ఆకస్మాత్తుగా తమ బండ్లు, డబ్బాలు తొలగించి రోడ్డు పాలు చేశారని ఆరోపించారు. ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ రావాలని నినాదాలు చేశారు. మాజీ కౌన్సిలర్లు ఎండీ. జాని , ఎ.గిరిధర్, ఎస్కే జావేద్ లు ఆందోళనకారుల వద్దకు వచ్చి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ తో మాట్లాడి పరిష్కరిస్తామనడంతో ఆందోళన విరమించారు.



# అంతా మా ఇష్టం... అడిగితే తంతాం...!

## బజారును ఆక్రమించి నిర్మాణం..నిలదీస్తే దౌర్జన్యం
## అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదంటూ కాలనీవాసుల ఆవేదన



**మిర్యాలగూడ, మే 22, ( ప్రజాజ్యోతి ):** అసలే చిన్న బజారు ఆ బజారులో 10 మీటర్ల సిసి రోడ్డు ఆ రోడ్డుపై నాలుగు మీటర్లు లో గోడ మెట్లు కట్టి దర్జాగా కబ్జా చేశాడు ఓ వ్యక్తి.... తమ వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉందంటూ కాలనీవాసులు ప్రశ్నిస్తే... మా ఇష్టం ఎక్కువ మాట్లాడితే తంతామంటూ మారణాయుధాలు చూపిస్తూ దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని... ఈ విషయం అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా మీనమేషా లు లెక్కిస్తున్నారంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్న సంఘటన నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో నెలకొంది. కాలనీలో మెరుగు జానీ నివాసం ఉంటున్న బజారులో 10 ఫీట్లు సీసీ రోడ్డు ప్రభుత్వం నిర్మిస్తే అదే బజారుకు చెందిన ఓ వ్యక్తి నాలుగు ఫీట్ల వరకు సీసీ రోడ్డుపై అక్రమంగా ప్రహరి గోడ,మెట్లు నిర్మించి కాలనీ వాసుల వెహికల్స్ వెళ్లకుండా ఇబ్బందులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని గత నెల 28వ తేదీన తాజా మాజీ వార్డ్ మెంబర్ అయిన మేరుగు జానీ గ్రామపంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందచేశారు. అధికారులు సిబ్బందితో కలిసి రావడం సిసి రోడ్ కబ్జా చేసిన వ్యక్తులకు నోటీసులు జారీ చేశారు. వారాలు గడుస్తున్న సమస్య పరిష్కారం కావడం లేదని కాలనీవాసులు అంటున్నారు. సమస్య పరిష్కారం కార్యదర్శి ని ప్రశ్నిస్తే పై అధికారులు అడగమని చెప్పడని ఇదే విషయంపై అధికారులను సంప్రదిస్తే ఇది మా పరిధి కాదు మేం చేయలేం అని ఎంపీడీవో చేతులెత్తేషాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కబ్జాదారులపై ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి వారిపై తగు చర్యలు తీసుకొని రోడ్డుపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగించి రైతు కుటుంబానికి,బజార్ బాటసారులకు న్యాయం చేయగలరని కోరారు.



# ఘనంగా హనుమాన్ జయంతి






**కోదాడ రూరల్, మే 22 (ప్రజా జ్యోతి)** దోరకుంట గ్రామం హనుమాన్ దేవాలయంలో హనుమాన్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు పత్తిపాక కృష్ణ గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం హనుమాన్ జయంతి సందర్భంగా తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు ఆలయ అ-ర్చకులు పవన్ అయ్యవారు నిర్వహించారని అష్ట 108 కళశాలతో అభిషేకం, 108 లీటర్ల ఆవుపాలు, 30 లీటర్ల పెరుగు ,18 లీటర్ల నెయ్యి, 18 లీటర్ల తేనే, 18 కేజీల పంచదార, 108 లీటర్ల చెరుకు రసం, 250 బిందెల పానకంతో అభిషేకాలు, లక్ష తులసి అర్చన, 25 వేల తమలపాకులతోటి మరియు 18 రకాల పూల తోటి అభిషేకాలు చేయడం జరిగింది అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మాజీ ఎంపీపీ చింత కవిత రెడ్డి మరియు కమిటీ సభ్యులు కృష్ణ గురుస్వామి, రాంబాబు వెంకన్న, సైదులు, శీను , నాగయ్య , పొట్టేలు శీను ,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సమతా భావం సాకారమయ్యేదెన్నడు

‘మీరు షెడ్యూల్డు కులానికి చెందిన వ్యక్తి అయినందుకు మిమ్మల్ని గౌరవించడం లేదు. మీరు దళితుడైనందువల్ల ఈ పదవి మీకు లభించలేదు. ప్రజాజీవనంలో ఎంతో అనుభవమున్న మీకున్న ప్రతిభ వల్లే మీకీ పదవి వచ్చింది’ అని 1998లో తొలి దళిత స్పీకర్ అయిన జిఎంసి బాలయోగిని అభినందిస్తూ రిపబ్లికన్ పార్టీ వ్యవస్థాపకుడు రామకృష్ణ సూర్యభాను గవాయి లోక్‌సభలో చేసిన ప్రసంగం చరిత్రలో నిలిచిపోదగ్గది. గత వారం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన ఆయన కుమారుడు జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పదవికి పూర్తి అరుగ తండ్రి వారసత్వంలో బౌద్ధమతస్తుడుగా కొనసాగుతున్న జస్టిస్ గవాయి జస్టిస్ కెజి బాలకృష్ణన్ తర్వాత 18 సంవత్సరాలకు సీజేఐ అయిన రెండో దళితుడు. తనకు అర్హతలు ఉన్నప్పటికీ దళితుడినైనందువల్లే ఈ పదవి దక్కిందని జస్టిస్ బిఆర్ గవాయి 2019లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపికైనప్పుడు అంగీకరించారంటే దేశంలో దళితులకు ప్రతి 10 ఏళ్లకో, 15 ఏళ్లకో ఏదో ఒక ఉన్నత పదవి ఇచ్చి కన్నీరు తుడవడం మన దేశంలో సాధారణమయిందని అర్థం చేసుకోవచ్చు. ‘భారతదేశంలో ఒక వ్యక్తికి ఒక ఓటు మాత్రమే కాదు, ఒకే విలువ ఉండాలి’ అని బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన వ్యాఖ్యలు ఎప్పటికైనా నిజం అవుతాయని ఆర్‌ఎస్ గవాయి కలలు కన్నారు. కాని ఈ మాటలు ఇప్పట్లో నిజమయ్యే అవకాశాలు లేవని ఆయన కుమారుడు జస్టిస్ గవాయికి ఆదివారం నాడు మహారాష్ట్ర బార్ కౌన్సిల్ ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం జరిగిన తీరును బట్టి అర్థమైంది. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ముంబై పోలీసు కమిషనర్ వంటి ఉన్నతాధికారులే హాజరు కాలేదు. ‘మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి సీజేఐ వంటి ఉన్నత పదవికి ఎంపికైన తర్వాత రాష్ట్రానికి తొలిసారి వచ్చినప్పుడు ప్రోటోకాల్ ప్రకారం వారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలి. నేను నాకు లభించాల్సిన గౌరవం గురించి మాట్లాడడం లేదు. ఒక రాజ్యాంగ వ్యవస్థ మరో రాజ్యాంగ వ్యవస్థకు ఇవ్వాల్సిన గౌరవం గురించి మాట్లాడుతున్నాను’ అని ఆయన స్పష్టంగా చెప్పాల్సి రావడం విషాదకరం. ఇదే మహారాష్ట్రకు చెందిన జస్టిస్ డివై చంద్రచూడ్ సీజేఐ అయిన తర్వాత స్వరాష్ట్రానికి వెళ్లినప్పుడు ఇదే విధంగా ప్రోటోకాల్ ఉల్లంఘన ఎందుకు జరగలేదు? అత్యంత సంక్లిష్టమైన సమయంలో సీజేగా బాధ్యతలు చేపడుతున్న జస్టిస్ గవాయి కేవలం ఆరు నెలలే ఈ పదవిలో ఉంటున్నప్పటికీ తనదైన ముద్ర వేసే అవకాశాలు ఉన్నాయని ఆయన అనుసరిస్తున్న వైఖరిని బట్టి స్పష్టమవుతోంది. అంబేద్కర్ అనుయాయుడుగా ఆయనతో పాటు బౌద్ధ మతాన్ని స్వీకరించిన ఆర్‌ఎస్ గవాయి కుమారుడైన జస్టిస్ గవాయిపై రాజ్యాంగాన్ని, సామాజిక న్యాయాన్ని పరిరక్షించాల్సిన గురుతర బాధ్యత ఉన్నది. ఆయన ఇచ్చే ప్రతి తీర్పును విమర్శకులు ఈ దృష్టితో చూసే అవకాశాలున్నాయి. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించిన బెంచ్‌లో ఉన్న జస్టిస్ గవాయి ఎస్సీ ఎస్టీ వర్గీకరణను కూడా సమర్థించారు. మానవహక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు బెయిల్ ఇచ్చినా, మోదీపై చేసిన వ్యాఖ్యల ఆధారంగా రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించడం సరైంది కాదని చెప్పినా, మాజీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీ మద్యం కేసులో బెయిల్ ప్రసాదించినా, నేరస్తుల ఇళ్లను వారు నేరాలు చేశారన్న కారణంగా కూలగొట్టడం ‘రూల్ ఆఫ్ లా’ కు వ్యతిరేకమని ప్రకటించినా జస్టిస్ గవాయి తనదైన ప్రజాస్వామిక వైఖరిని ఇప్పటికే తన తీర్పుల ద్వారా స్పష్టం చేశారు. దేశంలో ప్రధాన న్యాయమూర్తి వంటి ఉన్నత పదవులు నిర్వహించడం అంత సులభం కాదు. ఉన్నత పదవుల్లో ఉన్న వారిని తమకు అనుకూలంగా ఉపయోగించుకోవడం కోసం రకరకాల శక్తులు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ఈ క్రమంలో గత పది సంవత్సరాల్లో జస్టిస్ చంద్రచూడ్‌తో పాటు ఆయనకు ముందున్నవారిలో కొందరు సీజేఐలు కూడా వివాదాస్పదులయ్యారు. అయినా రాజకీయ నాయకులతో పోలిస్తే న్యాయవ్యవస్థలో వివాదాస్పదులైన వారి సంఖ్య తక్కువే. అత్యంత క్లిష్టమైన సమయంలో భారత ప్రధాన న్యాయమూర్తి అయిన తెలుగు వాడు జస్టిస్ రమణ తన పదవిని కత్తిమీద సాములా నిర్వహించినా ఆయనకు లభించినంత ప్రచారం, ఆదరణ మరే సీజేఐకి లభించలేదు. జస్టిస్ రమణకు ఉన్న జనాదరణ చూసిన తర్వాత అంతటి ఆదరణ తనకు లభిస్తుందా అన్న అనుమానం తనకు కలుగుతోందని ఆయన తర్వాత సీజేఐ అయిన జస్టిస్ లలిత్... జస్టిస్ రమణ వీడ్కోలు సందర్భంగా అన్నారు. ఇటీవల జస్టిస్ రమణ పుస్తకం ‘నారెటివ్స్ ఆఫ్ బెంచ్ %–% ఎ జడ్జి స్పీక్స్’ అన్న పుస్తకాన్ని జస్టిస్ బిఆర్ గవాయి ఆవిష్కరించినప్పుడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులే కాదు, దేశవ్యాప్తంగా పలు హైకోర్టుల న్యాయమూర్తులు, న్యాయవాదులు పెద్ద సంఖ్యలో హాజరు కావడంతో జస్టిస్ రమణ తన ఆదరణను ఏ మాత్రం కోల్పోలేదని అర్థమవుతోంది. న్యాయమూర్తులు ప్రజలకు దూరంగా ఒంటరిగా జీవించకూడదని, న్యాయవ్యవస్థ సామాన్యులకు అందుబాటులో ఉండాలని జస్టిస్ రమణ ఆశించారని, ఒకరకంగా జస్టిస్ రమణ ‘ప్రజల న్యాయమూర్తి’ అని జస్టిస్ బిఆర్ గవాయి ప్రశంసించారు. తాను, జస్టిస్ రమణ ఇద్దరం గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చామని, కుటుంబంలో ఎవరూ న్యాయవాది కాకపోయినా తాము న్యాయవాద వృత్తి చేపట్టి అంచెలంచెలుగా పైకి ఎదిగామని ఆయన చెప్పారు. న్యాయవ్యవస్థను పటిష్ఠం చేయాలనే దీర్ఘకాలిక దృష్టితో జస్టిస్ రమణ పనిచేశారని, తాను ఆయన మార్గదర్శకత్వంలో నడుస్తానని జస్టిస్ గవాయి చెప్పడం గమనార్హం. జస్టిస్ రమణ హయాంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మహిళలకు చెందిన 9మంది న్యాయమూర్తులను నియమించారని, తొలిసారి సుప్రీంలో మూడోవంతు ప్రాతినిధ్యం మహిళలకు కల్పించారని ఆయన గుర్తు చేశారు. నిజానికి జస్టిస్ రమణ కొలీజియంలో ఉన్నప్పుడే ఇద్దరు సీనియర్లను కాదని జస్టిస్ గవాయిను సుప్రీంకోర్టుకు నియమించారు. లేకపోతే ఆయన సీజేఐ అయి ఉండేవారే కాదు. అదే విధంగా జస్టిస్ నాగరత్న వచ్చే ఏడాది భారత తొలి సీజేఐ అవుతున్నారంటే జస్టిస్ రమణ నేతృత్వంలోని కొలీజియం ఆమెను సుప్రీంకోర్టుకు ఎంపిక చేయడమే కారణం. న్యాయవ్యవస్థలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు కూడా ఆయన తీవ్రంగా ప్రయత్నించారు. ఈ విషయాలను జస్టిస్ గవాయి స్వయంగా వెల్లడించారు.



# మావోయిస్టులపై బూటకౌంటర్లో తక్షణమే ఆపేయాలని

## మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న



**మునుగోడు: మే. 22. (ప్రజా జ్యోతి )** మండల కేంద్రంలో మాజీ సరఎంచ్ మిర్యాల వెంకన్న మావోయి స్టులను దొంగ ఎదురు కాలుఎల్లో బూటకం ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపటం చట్ట వ్యతిరేకం రాజ్యాంగ విరుద్ధం కేంద్ర ప్రభుత్వం మన దేశంలో రెండు వర్గాలుగా కొనసాగుతున్న ఒకటి దోపిడి వర్గం ఒకటి దోపిడీకి గురి అయ్యే వర్గం మావోయిస్టులు దోపిడీ గురి అయ్యే వర్గానికి మద్దతుగా పేద ప్రజలకు కార్మికులకు అన్యాయానికి గురి అయ్యే ప్రతి ఒక్కరికి అండగా తమ ప్రాణాలు లెక్కచేయకుండా పోరాడుతున్న మావోయిస్టులను పూటక ఎన్కౌంటర్ పేరుతో దొంగ ఎదురుకాల్పులతో కాల్చి చంపటం ఈ కేంద్ర ప్రభుత్వ అరాచకం ఇది ఈ ప్రభుత్వం దోపిడీకి నిలయంగా మారి ఈ దోపిడీని మావోయిస్టులు ఎదురు రాకుండా అడగకుండా ప్రశ్నించకుండా దొంగ ఎదురు కాపుల పేరుతో ఒక నిజాయితీగల మావోయిస్టులను కాల్చి చంపడం ఇంతకన్నా ఘోరమైన ప్రభుత్వం ఎక్కడ లేదు అదే విధంగా ప్రజలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎండగట్టడానికి ప్రజలు సిద్ధం కాబోతున్నారు అవసరమైతే మావోస్తులకు అండగా ఉండాలని కోరుకుంటున్నా%ఎ% ఈ మధ్యకాలంలో ప్రజలలో మావోయిస్టులకు సానుభూతి చాలా పెరిగింది కావున ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం చేసి వారిని చర్చలు జరిపి భూటాఫ్ ఎన్కౌంటర్ ఆపాలని మునుగోడు మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మిర్యాల వెంకన్న కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమైనది